# పలకల గాజు గోడ

సింధు సుబ్రహ్మణ్య దీక్షితులు

" '...ఒక చెంప కనుపింప చీరె కట్టినదయా చిగురుబోడి'—ఎక్కడిదో తెలుసా?...నువ్వు తెలుగు బి.ఎ. అనుకుంటాను" అంది, బేరర్ నించి లిమ్కా సీసా అందుకుంటూ భామిని.

సుందరి తెల్లబోయి చూసింది. నవ్వుతూ అంది: "సరిగ్గా జ్ఞాపకం లేదు... క్రీడాభిరామం లోదా?"

"రైట్! మరి, శ్రీనాథుడు ఎవర్నిగురించి అన్నాడంటావ్! అదుగో ఆ మనిషే వస్తోంది, పరిచయం చేస్తాచూడు...ఈవిడ మిసెస్ మోక్షదా మొహంతి. బ్యాంకు ఏజంటుగారి భార్య".

దగ్గరకొచ్చిన మిసెస్ మొహంతిని చూసి నవ్వుతూ సుందరి, "నమస్తే" అంది. మొహంతి ప్రతి నమస్కారం చేసింది. అంది: "ఏంటే భామినీ ఈవిడతో వాగుతున్నావ్! యాభయ్యేళ్ళొచ్చినా నీకు బుద్ధి రాలేదేంటే! నేమా చెప్పగల్ను ఒరియాలో నీ గురించి, కటె బలిపిందావా!" కళ్ళెర్రచేసి చూసి మొహంతి వెళ్ళిపోయింది.

భామిని నవ్వింది. "పోనోయ్, చాలా మందయ్యారు నీలాంటి వాళ్ళు!...దామ్మోయ్, ఆ సోఫాలోకెళ్ళి కూర్చుందాం."

సుందరీ, భామినీ వరండా ఎక్కి సోఫాలో కొచ్చి కూర్చున్నారు.

వరండాకి అవతల చివర్న పలకలు పలకలుగా వున్న నిలువెత్తు గాజు షీట్లతో గది ఏర్పాటు చేసుంది. గదిలో కూల్ డ్రింక్ సీసాల్తో మందుని కబుర్లు చెప్పుకుంటున్న నలుగురు యువకులూ పలకల గాజుగోడలోంచి వంకర టింకర్లుగా కనిపిస్తున్నారు. వరండా కింద గార్డెన్‌లో ఆడ వాళ్ళు డ్రింక్ సీసాల్తోనూ, జీడిపప్పు పాకెట్లతోనూ సంకరించుకుంటూ కదుల్తున్నారు. గార్డెన్ అవతల చివర వేదికమీద సన్నాయి మేళం మోగుతోంది. గార్డెన్ మూలల్లో అక్కడక్కడ మగవాళ్ళు కుర్చీలలో కబుర్లు చెప్పుకుంటున్నారు. ట్యూబులైట్ల కాంతిలో అక్కడంతా పట్టపగలు విహరిస్తోంది.

భామిని హఠాత్తుగా సుందరి చెయ్యిపట్టుకుని "అన్నట్టు, మీకు ఒకఅమ్మాయనుకుంటాను, కామా పెట్టారా, ఫుల్‌స్టాపా?" అంది.

సుందరి కొంచెం సిగ్గుపడింది. "కామా" అంది. అంటూ యథాలాపంగా గాజుగదివైపు చూసింది. చారల పాంటులో చారల చొక్కా టక్‌చేసి టైతో ఠీవిగా వున్న యువకుడు అప్పుడే మధ్య హాల్లోంచి గదిలోకొచ్చాడు. అక్కడున్న వాళ్ళంతా హడావుడిగా అతన్ని "హలో" అన్నట్టు చేతులెత్తడం సుందరి గమనించింది.

కిలకిలమంటూ నలుగురమ్మాయిలు గార్డెన్ లోంచి వరండా మెట్లెక్కి సోఫాదగ్గరి కొచ్చారు. "మీరిక్కడున్నారా భామినిగారూ! పుట్టింరోజు పెళ్ళికూతురు మీ అక్షింతలకోసం ఎదురు చూస్తోంది. మిమ్మల్ని వెతికి తీసుకురమ్మన్నారు వాళ్ళ మమ్మీ."

"సర్లేగాని చంద్రవదనా, ఇట్రా!" భామిని అంది–"ఇంత మంచి చీరా జాకెట్టూ వేశావు గదా, లోపల ఆ చవకరకం బ్రా వేశావేమిటే? ఆ దిక్కుమాలిన స్పాంజెందుకు, అసలుని కరువైన వాళ్ళకి గాని!"

చంద్రవదన సిగ్గుపడింది. "చవకకాదండీ, నలభై రూపాయలు!"

"ఖరీదు కాదోయ్ నే చెప్పేది! ఎలిగెన్స్, ఎలిగెన్స్ గురించి!...అసలు బ్రాసియర్ అనేది ఏమిటి? మగపురుగుల్ని చుట్టూ తిప్పుకుని తిప్పుకుని చటుక్కున లోపలికి లాగేసుకునే రెండు అరల వల! జోడుగుళ్ళ పిస్తోలు!...పట్టీలు కొంచెం వెడల్పుగా వుండి భుజాలు జారకుండా వుండాలి. మధ్యనా, పైనా అంచుల వెంబడి పుష్టిగా లేసుండాలి. వలలాంటి గుడ్డమీద మధ్య మధ్య పూలు అల్లి వుండాలి. బ్రా అనేది ఎంత పల్చగా, మెత్తగా వుంటే అంత గ్లామర్ తెలుసా? కుట్టు అనేది లేకుండా అంతా మిషన్‌మీద అల్లినవి వస్తున్నాయి, పీటర్ పాన్, లా బెల్ కంపెనీలవి—అదుగు ఈసారి...రంగు ప్రభావం కూడా తక్కువేం కాదు. నువ్వు తెల్లని దానివికదా, రోజ్ కలర్ జాకెట్ కింద నలుపు బ్రా వేసుకొని ఎర్రచీర కట్టుకొని అట్లా ఒక

---

వచన పంక్తులు



## లక్ష్మీస్తవం

పాల సముద్రాన
పడగలు విప్పి
పవళించి వున్న
పాముపై వయ్యారంగా
పడుకుని వున్నాడో
పుండరీకాక్షుడు!

అతడి
పాదాలు వొత్తుతూ
ప్రమాదమేమీ మీద
పడకుండా కా
పాడుతూ కూర్చున్న
పద్మనయనే నన్నా
పరిరక్షిస్తూ
పురస్కరిస్తోంది.

— "శ్రీవిరించి"

రెండు కొట్టేరా మీ కాలేజీకి. ఇహ చూడూ, మీ డాడీకి అల్లుళ్ళని వెతుక్కొనే బాధ తప్పక పోతే నన్నడుగు! క్యూ, క్యూలో ప్రదక్షిణాలు చేస్తూంటారు నీ ఇంటిచుట్టూ నీ పాద రేణువులు!''

''ఫోండి ఆంటీ, ఎప్పుడూ పిచ్చిమాటలే! ......మీరు...రండి.'' చంద్రవదన కదిలింది.

''పోనీ వినడం మానెయ్యకపోయావా?'' నవ్వుతూ భామిని అంది.

అంతా కదిలారు.

మెట్లు దిగబోతూంటే గాజుగోడ గదిలో దృశ్యం సుందరి కంట పడింది. గళ్ళచొక్కా యువకుడు ఏవేవో విశ్లేస్తున్నట్టున్నాడు, మిగతా నలుగురూ విరగబడి నవ్వుతున్నారు. 'వచ్చి నాలుగు నిమిషాలయిందో లేదో అప్పుడే అందర్నీ ఆకట్టేసుకున్నాడు. బలే మనిషి!' అనుకొంది సుందరి.

సన్నాయి వేదిక పక్కనే పూలమొక్కల మధ్య అలంకరించిన సోఫాలో కూర్చుని ఉంది, పుట్టేంరోజు కన్నెపడుచు. ఆ అమ్మాయి మీద అక్షింతలేసి ''శీఘ్రమేవ మేల్ ఇన్‌సెక్ట్ ప్రాప్తిరస్తు'' అంది భామిని. అందరూ నవ్వారు.

సుందరీ భామినీ ఇవతలకొస్తూండగా ''నమస్తే భామినిగారూ'' అన్నది విని, అటు వైపు చూసింది భామిని. ''ఏం బాలా, ఏంటే విశేషాలు?...పెళ్ళయ్యాక లావెక్కాల్సిందిపోయి సన్నబడ్డావేంటి?...ఈజ్ ఎనీథింగ్ రాంగ్ విత్ ది డార్క్ కాంటినెంట్స్?'' అంది.

అయోమయంగా చూసి చూసి చటుక్కున సిగ్గుతో తలొంచుకుంది బాల.


బాల పక్కనున్న ఇంకో ఇరవయ్యేళ్ళమ్మాయి ''అదేనండి నాకూ అనుమానంగా వుంది... బహుశా భరించలేకపోతోందేమో!''

''దేన్ని?''

''వాత్స్యాయన ఉద్రేకాన్ని!''

''ఏంటే, నిజమే! చంపేసావ్ బాలా! ఈ






కాస్తసమస్యకే అంత చిక్కిపోవాలా!... సరే చెప్తాను చూడూ... ఈ మాటు అతగాడు ఉద్రేకపడ్డప్పుడు తత్‌క్షణం కొంచెం దూరంగా జరిగి భగవద్గీత తీసుకుని సన్యాసయోగం చదివి వినిపించు. తర్వాత అతనికెదురుగా నిలబడి ఆంజనేయ దండకం చదువు. అప్పటికీ ఆగడూ, పక్క గదిలోకి పరిగెత్తు. వంటగది లోకీ, స్టోరు గదిలోకీ, బాత్‌రూమ్‌లోకీ—ఇట్లా పరిగెత్తుకుంటూపో. అవసరమనుకుంటే ప్రహరీదూకి పక్కింటి బాత్‌రూమ్‌లో దూరు. ఇంతటి ఆవేదనా కాలంలోనూ ఏ నూతిగట్టు మీదనో అతగాడికి జీవితం మీద విరక్తి పుట్టదంటావా?...ట్రై! నీరసపడిపోకు. చూశ్చేం''

అంతా పకపకా నవ్వారు. నవ్వుతూనే నడిచారు. వెనక్కి వరండావైపొచ్చి మెట్లదగ్గర ఆగారు. ఆ అమ్మాయి మాత్రం నవ్వాపుకోలేక తెరలు తెరలుగా నవ్వుతోంది.

చటుక్కున సుందరి చూపు గాజుగోడ మీద పడింది. చారల చొక్కా యువకుడు తన స్నేహితుల్తో మాట్లాడుతూనే ఇటువైపు, సుందరి వైపు చూస్తున్నాడు. చూసి చూసి చూపుతిప్పేసుకొని మళ్ళీ చూసాడు. సుందరికి, అతను తన మొహంలోకి గుచ్చిగుచ్చి చూస్తు న్నట్టనిపించింది. అతను చటుక్కున చెయ్యి హాలువైపు చూపిస్తూ తన స్నేహితుల్తో ఏదో అన్నాడు. వాళ్ళు అతన్ని చెయ్యిపట్టుకుని లాగి సోఫాలో కూలేసారు.

బాలను పరిచయం చేసిన అమ్మాయి, ''సరే ఆంటీ, ఇదిగో ఈ ఇంకో పోకిరీ పూబంతికి ఒక సందేహంట, తీరుస్తారా?...''

''అడగమను...అడుగమ్మా అడుగు.''

''ఏం లేదండీ...మరి...మరి...''

''పర్వాలేదు, నేను నీ బెస్టు ఫ్రెండుని. అడుగు''.

''మరి...మరి...మగాళ్ళ స్టేయింగు టైమెంత?...అంటే యావరేజి టైము.''

''ఏంటీ, స్టేయింగ్ టైమా?...ఎక్కడ స్టేయింగు?''

''ఎక్కడంటే... ఏమీ అనుకోకండేం!''

''ఇద్దరు సన్నాసుల్నొదిలి మూడోవాణ్ణి కట్టుకున్నదాన్ని. నేనేదో అనుకోటమేంటి, సిగ్గు సిగ్గు!...అయినా అన్నీ నన్నే అడుగుతారేంటీ! ...ఇదిగో నా జూనియరుంది, సుందరి—అడగండి.''

చూపు టక్కున తిప్పుకొని సుందరి, ''ఏమిటి?'' అంది.

''ఏమిటా, నువ్వేలోకంలో వున్నావమ్మా! ...అయినా రెణ్ణెల్లాయె నీ మొగుడు ట్రైనింగు కని నిన్నొదిలి లేచెళ్ళిపోయి. నీకు రిఫర్ చెయ్యడం మంచిది కాదేమోలే!...చూడమ్మాయ్, స్టేయింగంటున్నావు, అంటే మగాళ్ళు ఎంత సేపునిలబడగలరనేగా నీ ప్రశ్న! అవునూ, నీ పెళ్ళయి మూడేళ్ళయింది కదూ! ఏదో గొడ వొచ్చుంటుంది, అడిగేసావ్, కదూ!...రైట్ మంచి ప్రశ్నే అడిగావు...చూడు తల్లీ... మగాళ్ళు ఎంతసేపు నిలబడగలరు అని ఆలోచించాలంటే అసలు, మగజాతి డూటీకి ఎప్పుడు దిగిందన్నది మనం ఆలోచించాలి ముందు. ఏం!...అయితే దురదృష్టవశాత్తూ ఈ విషయం మనం తెలుసుకోలేం. కానీ, డూటీలోకి ఆడనీ, మగనీ ఒకేసారి దింపి ఎంత ఎక్కువ సేపు ఎవరు నిలబడగలరు అని పరీక్షించటమనేది మాత్రం పూర్వం నించీ ఉందమ్మా. క్రీస్తుకు పదిహేనువందల ఏళ్ళకు పూర్వమే అస్సీరియన్ రాజులు బహిరంగ స్థలాల్లో ఈ రకం పోటీలు పెట్టినట్టు తెలుస్తున్నది. ఈ పోటీల కోసం బానిసల్ని వాడుకునేవారుట. వీటి మీద పెద్ద పెద్ద మొత్తాల్ని పందాలుగా కూడా కాసే వాళ్ళట...హుషారైన విషయం కదూ!... కొత్తగా డూటీలోకి దిగిన మగతనాన్ని నువ్వే కాదమ్మా, ప్రపంచంలో అంతా మెచ్చు కుంటారు, కోరుకుంటారు కూడా. అయితే హడావుడిగానూ, అతిగానూ డూటీలోకి దిగ కూడదు. ఎక్కువకాలం నిలబడడం కష్టం. ఇది తెలిచ్చావదు కొంతమంది సన్నాసులికి. సరే... అరేబియన్, టర్కీ దేశాల్లోని మేల్స్, పన్లో గొప్ప నైపుణ్యాన్నీ, సొగసునూ చూపిస్తూ టెర్రిఫిక్ స్టేయింగ్ పవర్‌ని చూపించడం జగద్విఖ్యాతం. అరేబియన్ మేల్‌గానీ, టర్కీ మేల్‌గానీ పన్లో వుండగా నువ్వు చూశ్చేదనుకుంటాను ...అవునా?''

''నేనా!...ఛి,ఛి!'' బిడియమూ, లజ్జా కలగలుపుల్తో వున్న మొహంలోంచి కోపం చిందిం చింది ఆ అమ్మాయి.

''పోన్లే, కంగారు పడకు...నేను చూసాన్లే... ఇంకో విషయం చెప్పనా...అరబ్బు, టర్కీ జాతులకూ, ఇంగ్లీషు జాతులకూ పుట్టిన సంకర జాతిని థరోబ్రెడ్ జాతి అంటారు. ఇది ఇంకా చాలా గొప్పజాతి. డూటీలో స్ట్రరున దూసుకు పోతూ గొప్ప ఊపును చూపించే జాతి. ఏ జాతయినా సరే ఏకమొత్తంగా గొప్పదయిందంటే దెబ్బయిపైసల కారణం ఆడజాతేనోయ్! ...ఆరేళ్ళ వయసొచ్చిందంటే మగజాతిదికానీ, ఆడజాతిదికానీ—ఏజాతి గుర్రమైనప్పటికీ—పందాలకి అంతగా పనికిరాదు. అయితే గుర్రం వయస్సునూ, బరువునూ బట్టి ఎంతోకొంత కన్సెషనిచ్చి దాన్ని పందాల్లో పెట్టడం లేక పోలేదులే. ఆఫ్రికా, ఆస్ట్రేలియా, అర్జెంటైనా, బ్రెజిల్, ఇటలీ, ఇంగ్లండ్...''.

ప్రశ్న అడిగిన అమ్మాయి తెల్లబోయింది.

కత్తివాటుకు నెత్తురు చుక్కలేని మొహంతో అంది: "అయితే గుర్రాల గురించా మీరు చెప్పింది!"

"నువ్వడిగింది గుర్రాల గురించి కాదా పిల్లా?"

అమ్మాయిల్లో ముసిముసి నవ్వులు మొలకెత్తాయి: ఫక్కుమన్న నవ్వులుగా మారిపోయాయి.

ఇంతలో ఇంకో ఇద్దరాడ పిల్లలొచ్చి, "పుట్టిం రోజు పెళ్ళికూతురుకు మీరు హారతి ఇవ్వాల్ట రమ్మంటున్నారు మేడమ్" అంటూ భామినిని తమతో తీసుకెళ్ళారు. ఆమె వెనకాలే ఈ నవ్వుల గనులు కూడా కదిలాయి.

సుందరి ఒక్కత్తే అక్కడ దిగబడిపోయింది. వరండా స్తంభం దగ్గర నుంచుని గార్డెన్‌లోకి చూస్తోంది. ఆమె కాలోచన్లొస్తున్నాయి. 'వేసీ వెయ్యకండా కాంట్రాక్టుల్లో కలిసొస్తోంది కాంట్రాక్టరు గుప్తకి. కాబట్టే తన చిన్న కూతురు పుట్టిన రోజుని ఇంత పెళపెళల్తో జరుపుకొంటున్నాడు. సామాన్యులేం చెయ్య




గలరు, తలంటిపోసి ఊరుకోడం తప్ప!'— సుందరి తన ఎడంకాలు మడిచి స్తంభానికాను కొని, చేతులు వెనక్కి స్తంభం చుట్టూవేసి నుంచుంది. 'ఇంటి గోడలకి అన్నీ ఆయిల్ పెయింట్లే!...ఇదిగో ఈ గచ్చుమీద ఎన్ని రంగుల్తో ముగ్గులు పెయింట్ చేసారో...ఆ గాజుగది...అదుగో మళ్ళీ అతను!...ఇటే కదూ చూస్తున్నాడు!...మొహం ఏమిటో స్పష్టంగా కనిపించడం లేదుకానీ, కదిలేకళ్ళ తెలుపులు కనిపిస్తున్నాయి. తన్ను మార్చి మార్చి చూట్టం మాన్లేదు.......ఆ! తన్ని కిందనించి పైకీ, పై నుంచి కిందికీ చూపుల్తో తడుముతున్నాడు!... పాంటుచేబుల్లో చేతులు పెట్టుకుని పక్కకి తిరిగిపోయి నుంచున్నాడేంటి!...ఇహ ఇటు చూడడు కాబోలు!...అబ్బా, బుజంమీంచి తలపక్కకి తిప్పి సర్రున బాణం వదిలినట్టు చూసాడు!... నవ్వుతున్నాడు కూడాను!... 'నీకే' అన్నట్టు తల పంకించాడు కదూ?... ఈ సంకేతాలకి అర్థం ఏమిటి?... పాతికేళ్లొచ్చాయి తనకి, అయినా ఈ భాషేమిటో అర్థమయిచావట్లేదు! అదుగో తన స్నేహితుణ్ణి కౌగలించుకుంటూ అతని బుజం మీంచి తన్నుచూసి కన్నుగిల్లుతున్నాడు. —అంటే తన్నుకూడా అట్లా కౌగలించుకోగలనని చెబుతున్నట్టా?... స్స్, అబ్బా,


# మంట • దురద • రక్తం కారడం మూల వ్యాధికి మొదటి లక్షణాలు.


## వెంటనే చికిత్సను మొదలెట్టండి. ఆపరేషన్ చేసే పరిస్థితిని రానియ్యకండి.

మూలవ్యాధి సాధారణంగా వచ్చే వ్యాధి. కాని అశ్రద్ధ చెయ్యడం వల్ల అది ముదిరిపోవచ్చు. అప్పుడిక ఆపరేషన్ చెయ్యవలసి రావచ్చు.

మూలవ్యాధికి ప్రభావంతో పనిచేసే చికిత్స, ప్రెపరేషన్-హెచ్★. దీన్ని విదేశాల్లోని ప్రముఖమైన డాక్టర్లు సిఫార్సు చేస్తారు.

ప్రెపరేషన్-హెచ్ ఔషధయుక్తమైన మలాము, అద్వితీయమైన ఫార్ములా— త్వరగా ఆ బాధ, దురదా నుంచి ఉపశమనం యిచ్చి, నిజానికిది వాపును తగ్గించి మొలలుగల కండరాలను ముడుచుకుపోయేలా చేస్తుంది. ప్రెపరేషన్-హెచ్, అక్కడ జారుడు చేసి, సుఖ విరోచనం అయ్యేలా చేస్తుంది.

15 గ్రా., 30 గ్రా. మరియు 50 గ్రా. ట్యూబుల్లో దొరుకుతుంది.




* Licensed user of TM: Geoffrey Manners & Co. Ltd.

GM-PH-84-TL

ఝల్లుమంది ఒక్కసారిగా ఒళ్ళు!...ఉహు హు హూ, వెన్నులోంచొస్తోందమ్మా దడ!...ఎవడో పోకిరీ వెధవ! తనిక్కణ్ణుంచి తత్‌క్షణం వెళ్ళిపోవడం మంచిది. ఎక్కడికి పోవాలి? పిల్లనాశీర్వదించడానికొచ్చిన మగాళ్ళు తోటంతా ఆక్రమించుకుంటున్నారు. దీని తర్వాతేమో మంచి మాజిక్ ప్రోగ్రాం వుంది...ఈ చాటర్ బాక్స్ ఎటుపోయిందో గోల!...తన భర్తకీ ఈ కాంట్రాక్టరుకీ వున్న స్నేహాన్నిబట్టి వచ్చింది కానీ, లేకపోతే కాస్తోకూస్తో పరిచయం వున్న భామిని తప్ప ఇంకెవ్వరూ తెలీని ఈ పార్టీకి తను రావడమేంటి?...అసలయినా తనిప్పుడిక్కణ్ణుంచి ఎందుకు కదలాలి? తనేం తప్పు చేసిందని?... ...'

సన్నాయి మేళగాళ్ళు 'ఓం నమశ్శివాయా' చెరిగి తూర్పారబట్టేస్తున్నారు. 'పంచ భూత ములు ముఖపంచకమై—ఆరు ఋతువులూ ఆహార్యములై'—చటుక్కున సుందరి మనో లోకంలో నృత్య దృశ్యాలు కదలాడసాగాయి. ఆమె పరవశించిపోయింది. తానే ఆ అభినయం చేస్తున్న అనుభూతితో ఆమె ఒళ్ళు తేలిపోయింది.

''ఒంటరిగా ఉండిపోయారేంటి ఇక్కడ?''—వెనక నించి వచ్చిన ప్రశ్నతోబాటు చెయ్యి కూడా తన మీద పడడంతో హఠాత్తుగా ఉలిక్కిపడి వెనక్కిచూసింది సుందరి. మిసెస్ మొహంతి నవ్వుతోంది. అంది: ''ఏదీ ఆ టంగ్ లాక్ మనిషి?...వాళ్ళింట్లో ఎవరికీ ఏ ప్రిన్సిపుల్సూ లేవు. ఆమె దగ్గర ఎంతగా విట్టుందో అంతగా ఎదుటివాళ్ళని సొంతానికి వాడుకొనే లక్షణమూ వుంది...మీవారు రాలేదా?''

''రేపో ఎల్లుండో రావాలి.''

''అయితే మీరు దీందగ్గర మరీ జాగ్రత్తగా వుండాలి...అదుగో వస్తోంది బిచ్...''

హడావుడిగా రానే వచ్చింది భామిని. వస్తూనే అంది: ''ఏమే మోక్షదా, నవ్వూ, మీ ఆయనా వేరే పడుకొంటున్నార్టగా, నిజమేనా?''

మిసెస్ మొహంతి మరుక్షణ చూసి చటుక్కున అంది: ''ఆ మరే! మా ఆయన మీ ఇంట్లో పడుకున్నప్పుడల్లా మా ఇంట్లో పడుకోవట్లేగా!...ప్చ్, ఇంతకీ ఆ టి.ఎం.జె. ఎప్పుడొచ్చి పడుతుందో గదా నీకు!''

''ఏంటి?''

''టి.ఎం.జె.!— టెంపోరోమాన్ డిబ్యులర్ జాయింట్ డిజార్డర్!—రెండు దవడలూ పడిపోవడం!... వస్తానండీ సుందరిగారూ!''

మరుక్షణంలో మొహంతి చటుక్కున అదృశ్యమైపోయింది!

భామిని మొహం కందగడ్డయింది.

## దాగని కల

వొత్తి పెట్టిన కలలా
కల నీడలో ముడుచుకున్న
విషాదంలా గది —
బయటికొస్తే గోడమీది
వినాదం వేధిస్తుంది.
క్రోటన్ నవ్వుల పచ్చదనంలోకి
పారిపోతావు నువ్వు.

నిజ సౌందర్యాన్ని వొలుచుకున్న
కృత్రిమ ప్రపంచంలోంచి
ప్లాస్టిక్ పక్షుల పాటల్లోంచి
తప్పించుకోలేవు.
ఎండిన పెదవుల మీద నువ్వు
చిర్నవ్వు రప్పించుకోలేవు.
నువ్వు వేగంగా ప్రవహించే
సెలయేరులో నీ నీడ
వెతుక్కుంటావ్.
నెమ్మదిగా కదిలే నదిలో
నీడ చుట్టూ రాయి విసిరి
వలయాలు చుట్టుకుంటావు.
అంతరంగం గోడమీద పడే
నీ నీడ నిన్ను వెక్కిరిస్తుంది.
ఎవరో దిగవిడిచిన జ్ఞాపకం
పొగలు కక్కి
నిశ్శబ్దాన్ని కరిగిస్తుంది.
ఎప్పుడో తవ్విన అగాధాన్ని
నువ్విప్పుడు నవ్వుతో కప్పెడుతున్నావు.
తెగిన వీణ మీద
రాగాలు పలికించే
వృథా ప్రయత్నానికి వొడిగడుతున్నావు.
అగాధాన్ని దాచలేవు
విపంచిని పలికించలేవు
కనీసం నీ బాధనైనా మిగుల్చుకోలేవు!
నీమీద ఎందుకీ జాలి నీకు!

—అఫ్సర్

రెండు మూడు నిముషాలు గడిచాయి. బేరర్‌చేత ఐస్‌క్రీములు పట్టించుకొని ముప్ఫయేళ్ళ యువకుడొచ్చాడు.

''అక్కా తీసుకోవే'' అంటూ భామినికో కప్పు ఇచ్చి, సుందరికీ ఒకటిచ్చాడు. తనొకటి తీసుకున్నాడు. ''అక్కా మాటే!'' అంటూ ఆమెని పక్కకి తీసికెళ్ళాడు. ఆ ఇద్దరూ ఏదో గొడవలో పడ్డారు.

మొదటి గుటక సుందరికి పొలమారింది. దగ్గుతూ సుందరి తల పైకెత్తింది. గాజుగోడల గదిలో ఆ యువకుడు చటుక్కున ఆమె చూపుకు అడ్డొచ్చాడు. సుందరి అనుకొంది: 'వీడింకా ఇక్కడే వున్నాడేమిటి?...తనవైపు చెయ్యి చూపించి వాళ్ళతో ఏంటో చెబుతున్నాడు. వాళ్ళు నలుగురూ తనవైపు చూసి తలలు తిప్పేసుకున్నారు...మధ్య హాల్లోకి ఉన్న గుమ్మంవైపు వాడు నడవబోతే వాళ్ళువాడి చెయ్యి పట్టుకుని లాగి ఆపేస్తున్నారు... వాడు తన బెల్టులోకి వేళ్ళుపోనిచ్చి ఇంగ్లీషు సినిమాలో హీరోలాగా నుంచొని తనవైపు చూస్తూ వాళ్ళతో మాట్లాడుతున్నాడు...వాళ్ళతో ఏం చెబుతున్నాడో తన్నిగురించి, వెధవ!...అదుగో బేరర్ హాల్లోంచి గదిలోకెళ్ళి అయిదుగురికీ ఐస్‌క్రీము లిస్తున్నాడు... అదేంటి వాడు స్పూన్‌తో క్రీము తీసి తనకి చూపించి తింటున్నాడు!—సగం తనకి పెట్టి మిగిలింది తను తింటున్నట్టూ!... అదుగో కళ్ళు చికిలించి ముక్కు ఎగరేసి మురిపెంగా మూతి ఆడిస్తున్నాడు....అబ్బ, మళ్ళీ వెన్నులో ఒణుకు! గుండెల్లో దడ!...ఏంటీ గోల! వాడెవడో వెధవని తెలుస్తూనే వుంటే తనలో ఈ అలజడేమిటి? తనకు తెలీకుండానే ఏదో ఆకర్షణకి తను లోనవుతున్నట్టుందే! లేక వాడంటే తనకి భయమా! తను తన చూపుల్ని వాడివైపునించి ఎందుకు తిప్పుకోలేకపోతోంది! ...వాడికీ ఇలాగే వుందా?...అసలు ఇట్లా పది మంది కలిసిన ప్రతిచోటా మగా, ఆడా అందరికీ ఇట్లాగే వుంటుందా? ఇట్లాగయితే సంసారాలు నీళ్ళుగారిపోవూ?...ఒక వ్యక్తి మీదనే మనస్సును కేంద్రీకరించడం వల్ల కలిగే గొప్ప ఆత్మానందం ఛిన్నాభిన్నమై పోదూ?... ఏంటో గోల, తనకెప్పుడూ అనుభవం కానిదిది!

...ఏంటి బాబూ ఇది, తన చీరె పోకముడి వదులయినట్టుంది! తల వెంట్రుకలు కుదుళ్ళ

సడిలినట్టూ, బన్నుముడి ఊడినట్టూ, జాకెట్టు వేళ్ళాడుతున్నట్టూ, గొంతులో ఏదో అడ్డంపడినట్టూ అనుభూతి!...ఒక్కసారి బాత్‌రూమ్ కెళ్లొస్తే బావుణ్ణు!'

—సుందరి తన ఐస్‌క్రీమ్ గిన్నె సోఫామీద పెట్టి భామినివైపు అడుగేసి ''జస్ట్, బాత్‌రూమ్ కెళ్ళాలి. ఎక్కడ?'' అంది. భామిని చేత్తో చూపించింది. సుందరి వరండా పక్కనించి తోట చివరికెళ్ళింది. కాళ్ళు కడుక్కుంది. కట్టూ, జుట్టూ, జాకెట్టూ సవరించుకొంది. నీళ్ళు పుక్కిలించి ఉమ్మేసి గొంతు గరగర పోగొట్టుకొంది. పదినిముషాల తర్వాత తిరిగొచ్చి తన గిన్నె అందుకొంది.

భామిని సుందరితో ''ఇదుగో సుందరీ, మా తమ్ముడు వాలి. వైజాగ్‌లో ఫెర్టిలైజర్స్‌లో ఆఫీసరు. ఉద్యోగాలు కావాలనుకున్నవాళ్ళకి కామధేనువనుకో! అన్నట్టు...మీ ఆయన పబ్లిక్ వర్క్స్ కదూ!'' అంటూ చటుక్కున ముందుకు వంగి లోగొంతుతో ''నేం చెబితే మావాడు కాదనఁడే!'' అంది.




''ఈవిడా... ...'' అన్నాడు వాలి.

''ఈవిడ సుందరీదేవి. కవయిత్రీ, రచయిత్రీనూ. వీళ్ళాయన...''

''సుప్రీమ్లీ హాపీ టు మీట్ యూ మేడమ్!''—వాలి హాండ్ షేక్‌కి చెయ్యి చాచాడు.

సుందరి అందుకోలేదు. నోటితోనే ''నమస్తే'' అంది.

''యస్, యస్, నమస్తే! ఇందాకట్నుంచీ చూస్తున్నాను ఎవరా ఈ స్మార్ట్ అండ్ గే ఎడొనిస్ అని! ఇంతమందిని—ముఖ్యంగా మా జర్నలిస్ట్ అక్కని—ఇట్టే ఎట్లా ఆకర్షించగలిగిందా అని!''

సుందరి మాట్లాళ్ళేదు.


''మిమ్మల్ని కలుసుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను.''

సుందరి మాట్లాళ్ళేదు. చిరాగ్గా నుదురు చిట్లించింది.

వాలి, తను కూడా ఐస్‌క్రీమ్ నాలుగు గుటకలు మింగాడు. రెండు నిముషాల తర్వాత హఠాత్తుగా అన్నాడు: ''అన్నట్టు మీ జన్మ రాశేమిటి మేడమ్?''

మళ్ళీ కనుబొమలు ముడిచింది సుందరి. అంది: ''వృశ్చికం. ఏం ఎందుకు?''

''వృశ్చికమా! మైగాడ్, చెప్పరేమండీ

బాబూ! సినీస్టార్ సుధాప్రదది కూడా అదే రాశి మేడమ్! బ్యూటిఫుల్!"

సుందరి కనుబొమ్మల్లో ముడి సడల్లేదు.

వాలి మొహంలో నవ్వు మాయమయింది.

నాలుగు క్షణాల తర్వాత అతనన్నాడు. "హైకోర్ట్ చీఫ్ జస్టిస్ రాజేశ్వరిది కూడా ఈ రాశేనండి!"

సుందరిలో మార్పులేదు. ఆమెకు క్రీము తినబుద్ధి కావడంలేదు. కరిగిపోతున్న క్రీమును స్పూన్‌తో ఇంకా కరగబెడుతూ మధ్య మధ్య తింటున్నట్టు నటిస్తోంది.

వెలా తెలాపోతున్న మొహంతో వాలి నీరసంగా అన్నాడు: "ఎహ్హే, ఇందిరా గాంధీది కూడా వృశ్చిక రాశే నంటే నమ్ముతారా? వచ్చే మూడేళ్ళదాకా ఆవిడకింక ఢోకాలేదు. అంటే మీక్కూడా చేసింది సింగారం, పట్టింది బంగారం అన్నమాట! ప్రముఖ రచయిత్రిగా ఆంధ్రదేశాన్ని ఒక ఊపు ఊపేస్తారన్నమాట! అప్పటికి మేం...జ్ఞాపక ముంటామా?"

సుందరి కొద్దిగా నవ్వింది.

అతని మొహంలో హుషారు తొంగి చూసింది. "ఏదీ మీ చెయ్యికూడా చూడ నివ్వండి చెప్తాను" అంటూ వాలి, ఆమె కుడి చేతిని పట్టుకోబోయాడు.

సుందరి చేతిలోంచి చెక్క స్పూను జారి కింద పడింది. దాన్ని తీసివ్వబోయి వాలి వంగాడు. సుందరి చటుక్కున తన ఐస్‌క్రీమ్ గిన్నెని వదిలేసింది. అతని వీపు మీద గిన్నెపడి క్రీము చొక్కా అంతా పరుచుకుంది. నివ్వెర పోయి లేచాడతను.

సుందరి నిర్వికారంగా "సారీ" అంది.

పాలిపోయిన మొహంతో వాలి మాట్లాడ కుండా మెట్లుదిగెళ్ళి మగాళ్ళల్లో కలిసి పోయాడు!

భామిని అవాక్కయిపోయింది!

కంట్రాక్టరు తాలూకు ఆడాళ్ళు ఇద్దరొచ్చారు. ఇంకా చాలా ప్రోగ్రాములున్నాయనీ ఆ రాత్రికి అక్కడే వుండిపొమ్మనీ భామినికి నచ్చచెబుతున్నారు.

'వద్దు వద్ద'నుకుంటూనే సుందరి మళ్ళీ గాజుగోడ గదివైపు చూసింది. అతనుఆమెవైపే మొహంపెట్టి కూర్చునున్నాడు. స్నేహితులు పెరిగారు. పకపకలూ వెకవెకలూ ఎక్కువయ్యాయి. అయినా అతని చూపుకి అడ్డం




ఎవరూ లేరు.

సుందరి ఆలోచిస్తోంది. 'తన భర్త వెళ్ళిందగ్గర్నుంచి తనేదో తింటోంది, తిరుగుతోంది కానీ మనస్సంతా మాత్రం ఆయన మీదనే! ఏదీ చదవబుద్ధికాదు, ఏదీ రాయబుద్ధికాదు. ఏ పని చెయ్యబోయినా ఆయనే జ్ఞాపకమొస్తున్నారు. తన ముగ్గురు అక్కలకీ సమాధానాలు రాయనే లేదు. ఆయనకీ అట్లాగే వుందని ఆయన ఉత్తరం రాసినప్పట్నుంచీ తన వేదన రెట్టింపయింది. ఆయన వచ్చీ రాగానే ఆయన్ని లాగేసి గా ఆ ఆ ఆ ఆ ఢంగా కౌగలించేసుకోవాలి!... విరహబాధ ఇంత గాఢమా!...ఆయన ఎప్పుడొస్తారో ఏమిటో! ప్చ్!...అరుగో ఆ గదిలో వాళ్ళంతా హోల్లోకెడుతున్నారు...అతను ఆగాడేంటి!...తనవైపు చేత్తో ఏదో సంజ్ఞ చేస్తున్నాడు ...అవునవును, ముద్దు! గాల్లోకి ముద్దు విసుర్తున్నాడు!...తను, తను తనకేమవుతోంది?... అవయవాల్లో ఈ అదురుడేమిటి!...ఒళ్ళంతా ఆవిర్లు! చెమటలు! తిక్క, తిక్క, తిక్క! వికారం, ఏవిటో వికారం!...అదుగో, 'నువ్వు గార్డెన్‌లోకి నడు, నేను అటు తిరిగి వస్తా' అంటున్నాడు! భగవాన్ ఇతను తనని ఒదిలేట్టు లేదు!

క్రమంగా తననేదో బలహీనత ఆవరిస్తోంది. ...పోనీ అతన్ని ఆ పక్కకెళ్ళి కలిస్తే?...కలిస్తే ఏదో చేసేస్తాడని భయమా తనకి?...ఛ,ఛ తనకి భయమేంటి. డొక్కచించగల్దు అవసరమైతే! అసలేం చెబుతాడో వినడానికేం?...అతను మంచివాడు కాడని నిర్ధారణేమిటి?...కాదు, మంచివాడు కాదు. పెద్దమనిషే అయితే అట్లా పిలుస్తాడా? బహిరంగంగానే ఒచ్చి పిలవొచ్చుగా! అసలు పరాయి మగాడేం చెబితే తనకేంటి!... నాన్సెన్స్! అసలు తనిక్కణ్ణుంచి తత్‌క్షణం వెళ్ళిపోవడం ఉత్తమం. చాలా అవసరం!'

అక్కడింకా మాట్లాడుతూన్న ఆడవాళ్ళతో "ఇంటి దగ్గర పిల్ల ఏడుస్తూంటుంది, వెళ్తొస్తానండీ!" అంది. తిరిగి చూడకుండా చకచకా బయల్దేరింది.

గార్డెన్ దాటింది. మెయిన్‌గేటు దగ్గర కొచ్చింది. చీకటి గుయ్యారంగా వుందక్కడ! బిక్కుబిక్కుమంటూనే సుందరి అడుగు లేస్తోంది. వెనకనించి ఎవడో హఠాత్తుగా ఆమెను వాటేసుకున్నాడు. 'ఉహు హు హూ' అంటూ మెడమీద ముద్దుపెట్టుకున్నాడు.

చివాల్న సివంగిలాగా విదిలించుకొంది సుందరి. సర్రున కాలి చెప్పుతీసింది. "య్యూ యిడియట్!" అంటూ చావి ఫట్‌మని వెంప మీద కొట్టింది. మళ్ళీ కొట్టింది. మళ్ళీ కొట్టింది! టపటపా రెండు లెంపలూ వాయించేసింది.

అవతల వ్యక్తి తేరుకున్నాడు. చటుక్కున ఆమె చెయ్యి పట్టుకున్నాడు. "ఆగు! మతిగాని పోయిందా నీకు! నేను సుందరీ, యోగారావుని!" అన్నాడు. "ఆ మీరా!" తెల్లబోయింది సుందరి! చెప్పుకిందపడేసింది. భర్తని కావిలించుకుని భోరున ఏడ్చేసింది.

"మా ఫ్రెండ్స్ నన్ను కదలనివ్వలేదు. ఎంతకీ నువ్వు హోల్లోకి రాలేదు. అక్కడికీ సిగ్గు విడిచి వీలైనన్ని సంజ్ఞలు చేసాన్నీకు, హోల్లోకి రమ్మని. నన్ను గుర్తుపట్టి కూడా ఇట్లా చేస్తావా! ఇదా నీ ఆహ్వానం?" అన్నాడు యోగారావు.

"అయ్యో, మిమ్మల్ని గుర్తుపట్టలేదండీ! అసలు మీరని అనుకోలేదండీ! ఒట్టు!... ...మీరు బాగా చిక్కిపోయారు...రెండు నెల్లకే బొజ్జా, పిరుదులూ అంత తగ్గిపోతాయా! రంగు కూడా తెలుపొచ్చేసారు! ...అసలింకెప్పుడూ పదిమందిలో నన్నట్లా పిలవకండి! నేను కూడా మీరు లేకుండా పెద్ద పార్టీలకి ఫస్తే వెళ్ళను. అసలేంజరిగిందంటే..."

"నేను చెప్పనా?...మనిద్దరం ఇంత సస్పెన్స్‌లో కలుసుకున్నాం మళ్ళీ. హద్దీ! ప్చ్, ప్చ్, ప్చ్!"